


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నర్సిములు మృతి పట్ల గవర్నర్ సంతాపం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూర్ మునిసిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ నాగారం నర్సిములు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. నర్సిములు తనకు అత్యంత సన్నిహితులని, వారి సేవా భావన, నమ్రత, వినయం కలిగిన నాయకులని పేర్కొన్నారు. తాండూర్ పట్టణం అభివృద్ధికోసం అనేక పథకాలు చేపట్టారని వారి సేవలను కొనియాడారు. స్వర్గీయ నాగారం నర్సింహులు జాతీయ భావాన్ని, దేశ భక్తిని నమ్ముకొని, దానికోసమే నిరంతరం కృషిచేశారని తెలిపారు. బలహీన వర్గాల నుంచి వచ్చి రాజకీయంలో ఎదగడం, ప్రజాసేవ అందించి మంచినాయకునిగా పెరుగడించడం గొప్ప విషయమని దత్తాత్రేయ కొనియాడారు. నాగారం నర్సిములు మరణం వల్ల వికారాబాద్ జిల్లా ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని, వారి మృతి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీరని లోటు అని పేర్కొన్నారు. వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూరాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు సానుభూతి తెలిపారు.

## నిరుపేదలకు చేయూత సిఎం సహాయ నిధి : భీంభరత్

**చేవెళ్ల నవంబర్ 23,ప్రభాతవార్త** నిరుపేద ప్రజలకు సిఎం సహయ నిధితో చేయూతనందిస్తుందని చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. శనివారం నవాబ్‌పెట్,షాబాద్ మండలాలకు చేందిన వారికి సిఎం సహయ నిధికి కింద మంజూరైన నిధుల చెక్కులను శనివారం అజీజ్‌నగర్‌లోని తన నివాసంలో అందజేశారు.





తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రత్యేక చోరవతో మంజూరైన ఎత్రాస్‌పల్లి గ్రామానికి చేందిన భాస్కర్‌రెడ్డి,మదారం గ్రామానికి చేందిన చంద్రయ్య,వసంతంలకు చెక్కులను అందజేశారు. చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆదుకునేందుకు ప్రభుత్వం పాటుపడుతుందని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు నర్సింహారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# గమ్యం చేరడం గగనమే..

**-వికారాబాద్‌కు డొక్కు బస్సులే దిక్కు**
**-కాలం చెల్లిన బస్సులతో కాలం వెల్లదీత**
**-కొత్త బస్సులు నడుపాలంటున్న నియోజకవర్గ ప్రజలు**





వికారాబాద్ ఆర్టీసీ డిపో

**వికారాబాద్,నవంబర్ 23, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం అని ఆర్టీసీ బస్సులపై, ఆర్టీసీ బస్టాండ్‌లలో గోడ పత్రికల్లో సూక్తులు దర్శనమిస్తాయి. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తే గమ్యం చేరడమే గగనంగా మారిందని నియోజకర్గ ప్రజలు పేర్కొంటున్నారు. బస్సు ఎక్కితే ఎప్పటికీ గమ్యం చేరుతామో తెలియని దయనీయ స్థితి వికారాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో నెలకొంది. దీనికి కారణంగా వికారాబాద్ ఆర్టీసీ డిపోలో సగానికి పైగా డొక్కు బస్సులే దర్శనమిస్తాయి. ఈ బస్సుల్లో ప్రతినిత్యం విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. వికారాబాద్ ఆర్టీసీ డిపో ఆదాయం బాగానే ఉన్న ప్రయాణికులకు తగ్గట్లుగా నూతన బస్సు లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక కొత్త బస్సు కాలం చెల్లేందుకు సుమారు 15 సంవత్సరాల వ్యవధిపడుతుంది. వికారాబాద్ డిపోలో దాదాపు 12 సంవత్స రాలకు పై బడి నడుస్తున్న బస్సులు సగానికి పైగా ఉన్నట్లు సమా చారం. గతంలో ఉన్న ఆర్టీసీ డిపో అధికారులు ఇన్సెంటివ్, మెయింటనెన్స్ చార్జీల కోసం కక్కుర్తి పడి కొత్త బస్సుల కోసం ప్రతిపాధనలు పంపకపోవడమేనని పలువురు పేర్కొంటున్నారు. కొత్త బస్సులు డిపో పరిధిలో నడిస్తే సంవత్సర కాలం పాటు వాటికి మెయింటనెన్స్ చార్జీలు రికార్డుల్లో నమోదు చేసుకునే వీలుండదు. పాత బస్సులు నడిపితే ఎన్ని మార్లు అయినా మెయిం టనెన్సు చార్జీలు నమోదు చేసుకోవచ్చనే భావన కొందరు డిపో అధికారుల్లో ఉండేది. దీంతో వికారాబాద్ డిపోకు కొత్త బస్సుల ప్రతిపాదనలు సైతం గతంలో ఉన్న అధికారులు పంపకపోవడం వల్లనే ప్రస్తుతం డొక్కు బస్సులతో కాలం వెల్లదీయాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రం అయినప్పటికీ.. డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసులు, నాన్ స్టాప్ సర్వీసులు సైతం లేకపోవడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని జిల్లాలకు అనుసంధానం చేసేలా సర్వీసులు నడుపాల్సి ఉండగా, కేవలం పల్లె వెలుగు సర్వీ సుకే వికారాబాద్ ఆర్టీసీ డిపో పరిమితమైంది. కనీసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, యాదగిరి గుట్టలకు వెళ్ళాల్సి వస్తే తాండూరు డిపో బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తుంది. ఆ బస్సులు తాండూరు నుంచి వికారాబాద్ చేరుకునేసరికి సీట్లు భర్తీ కావడంతో వికారాబాద్ ప్రాంత ప్రయాణికులు నిలబడి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో పుణ్య క్షేత్రాలకు వెళ్ళాలనుకునేవారు హైదరాబాద్ నగరానికి చేరుకుని వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు నిట్టూరుస్తున్నారు.

### జిల్లా కేంద్రానికి డొక్కు బస్సులే దిక్కు...

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో దాదాపు డొక్కు బస్సులే దర్శనమిస్తాయి. వికారాబాద్ ఆర్టీసీ డిపోలో 44 ఆర్టీసీ కి సంబంధించిన బస్సులు ఉండగా, 23 ప్రైవేటు బస్సులు నడుస్తున్నాయి. వీటిలో ఒక బస్సు ఎక్స్‌ప్రెస్ సర్వీసు ఉంది. ప్రతి నిత్యం 23 వేల కిలో మీటర్లు డిపో పరిధిలోని బస్సులు నడు స్తాయి. వీటి ద్వారా ప్రతినిత్యం డిపోకు వచ్చే ఆదాయం సుమా రుగా 11 లక్షలు ఉంటుంది. 5 లక్షల వరకు మహాలక్ష్మీ పథకం కింద ప్రతినిత్యం మహిళలు ప్రయాణిస్తుంటారని, దాదాపు రూ.6 లక్షలు నగదు రూపంలో ఆదాయం డిపోకు సమకూరుతుందని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు సునాయసంగా గమ్యం చేరేందుకు కొత్త బస్సులు లేకపోవడంతో ప్రతినిత్యం ప్రయాణం గగనంగా మారిందని పలు వురు ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఉదయం వేళల్లో బస్సులు సరిపడా లేకపోవడంతో పాఠశాల, కళాశాలకు వెళ్ళే విద్యార్థులు ఫుట్‌బోర్డు పై ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు రాని పక్షంలో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమా దాల భారిన పడుతున్నారు. గతంలో అనంతగిరి ఘాట్ రోడ్డులో వికారాబాద్ డిపోకు చెందిన బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో బస్సు బోల్తాపడి ఓ మహిళ మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. పేరుకే జిల్లా కేంద్రం అని, జిల్లా కేంద్రం నుంచి డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసులు లేకపోవడంతో ప్రతినిత్యం హైదరాబాద్-వికారాబాద్ ప్రయాణించే ఉద్యోగులు సైతం నిట్టూరుస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ హోదాలో ఉన్నప్పటికీ సొంత నియోజకవర్గంలో కొత్త బస్సులు లేకపోవడం, డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసులు నడుపకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి వికారాబాద్ ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు మంజూరు చేయడంతో పాటు డీలక్స్, సూపర్ లగ్జరీ, నాన్ స్టాప్ సర్వీసులు నడుపాలని నియోజకవర్గ ప్రజలు కోరు తున్నారు.

### త్వరలో కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉంది
**అరుణ, వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్**

తాను వికారాబాద్ డిపో మేనేజర్ గా బదిలీపై వచ్చి 4 నెలలు గడుస్తుంది. వచ్చినప్పటి నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను నడుపుతున్నాం. బస్సులు ప్రయాణించే మార్గాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటంతో బస్సులు నడుపటం కష్టతరంగా మారింది. అయినప్పటికీ ప్రయాణికులకు రాకపోకలకు తగ్గట్లుగానే ఎప్పటికప్పుడు బస్సు ఫిట్నెస్‌లు చెక్ చేసి బస్సులను నడుపుతున్నాం. తాను వచ్చినప్పటి నుంచి 5 కొత్త బస్సులు వచ్చాయి. మరో 15 కొత్త బస్సులు వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు వచ్చే అవకాశం ఉంది. పాత బస్సుల స్థానంలో దశల వారిగా కొత్త బస్సులు వస్తాయి. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా బస్సులు నడిపేందుకు కృషి చేస్తాం.



అనంతగిరి ఘాట్ రోడ్డులో బ్రేకులు ఫెయిల్ కావడంతో వికారాబాద్ డిపోకు చెందిన బస్సు బోల్తా పడిన దృశ్యం (ఫైల్)





అనంతగిరిలోని జింకా సర్కిల్ వద్ద బస్సు ఫెయిల్ కావడంతో ప్రయాణికులను కిందకు దించేసిన దృశ్యం (ఫైల్)

# వ్యక్తి దారుణ హత్య

### కుమ్మరిపల్లి చెరువు అలుగులో మృతదేహం లభ్యం
### ఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి శ్రీనివాసరెడ్డి
### డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంతో దర్యాప్తు

**ధారూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ధారూరు మండల పరిధిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కుమ్మరిపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన బొజ్యానాయక్ తండాకు చెందిన పాండునాయక్(35) హైదరాబాదు లోని లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ లీజుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి పదేళ్ల క్రితం వివాహం జరిగింది. 8 సంవత్సరాల కుమారుడు కూడా ఉన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం తన స్వగ్రామానికి వచ్చి స్నేహితులతో కలిసి చిన్న పాటి విందు చేసుకున్నాడు. అదే రోజు రాత్రి ఇంటికి తరిగి వచ్చి వంట చేయమని ఇంట్లో వారికి చెప్పాడు. అం తలోనే అతనికి ఫో ు వచ్చింది. మళ్లీ వస్తాను వంట వండి పెట్టు అని చెప్పి వెంటనే ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. అర్ధరాత్రి గడిచినా ఇంటికి రాకపోవడంతో హైదరాబాద్ వెళ్లాడేమో అని కుటుంబ సభ్యులు భావించారు. శనివారం ఉదయం అటుగా వెళ్ళిన యువకులు.. చెరువు అలుగులో పడి ఉన్న పాండునాయక్ మృతదేహాన్ని గమనించారు. ఈ విషయాన్ని గ్రామస్తులకు సమాచారం ఇచ్చా రు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ,సీఐ రఘు రాము లు, ఎస్ఐ వేణు గోపాల్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి ముఖంపై రాయి, సుత్తి వంటి ఆయుధాలతో కొట్టి హత్య చేసి ఉండవచ్చునని పోలీసులు అ ుమానం వ్యక్తం చేశారు. అనంతరం డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంలను రప్పించి హత్యకు సంబంధించిన ఆధారాలు సేకరిం చారు. మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య దివ్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రఘురాములు తెలిపారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందు కుటుంబ సర్వే
### శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాత వార్త:** ప్రజల జీవన ప్రమాణా లు మెరుగుపరిచేందుకు కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఎ ్యమారేటర్‌కు పూర్తి సమాచారాన్ని ఇచ్చి ఫారం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు మంచిగా సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో 86 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వే వల్ల విద్య, వివిధ కులాల ఆర్థిక పరిస్థితులను సేకరించడం వల్ల ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో డాటా ఎంట్రీని చేపట్టడం జరిగిందని, మునిసిపాలిటీలలో డాటా ఎంట్రీ ని చేసేందుకు 176 కంప్యూటర్లను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి అధికారులు పాల్గొన్నారు.



కుటుంబ సర్వే ఫారంలో తన వివరాలను పూరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# కల్తీకల్లుతో ఒళ్లంతా అనారోగ్యమే..!

**గ్రామాలకు దిగుమతవుతున్న లారీల కొద్దీ కల్లు**

**నవాబుపేట నవంబర్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ సాంప్రదాయ పనీయమైన స్వచ్ఛమైన కల్లు జాడలేదని ప్రస్తుతం కల్తికల్లు మండలంలో ఏరులై పారుతోందని పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ సినిగేయ రచయిత సంభోధించినట్లుగా మందు కల్లు తాగిన మంది కళ్ళనిండ ఊసులైనట్లు మండలంలో లారీలకొద్దీ దిగుమతవుతున్న కల్లు తాగినవారి కళ్ళనిండా ఈసే మిగులుతోందని వారు భావిస్తున్నారు. గతంలో మండల పరిధిలోని చిట్టిగిద్దరైల్వే స్టేషన్ గ్రామంలో తయారి కేంద్రాన్ని ఏర్పాటు చేసి మండలంలోని ఆయా గ్రామాలకు కల్లు సరఫరా జరిపారు. ఈ కేంద్రంలో తయారైనా కల్లులో మోతాదుకు మించిన రసాయనాలు కలపడంతో కల్లు సేవించిన వారు ఆనారోగ్యం పాలయ్యారు. దీంతో నిర్వహకులపై పోలీసు కేసులు నమోదు కావడంతో తయారి కేంద్రం మూత పడింది. ఇక్కడి నుండి సరఫరా అవుతున్న గ్రామాల్లో కొన్నాళ్ళు కల్లు లభించలేదు. ఈ నేపథ్యంలో ఈ కల్లును సేవించడానికి అలవాటు పడినవారు కల్లు లభించక తీవ్ర ఆనారోగ్యానికి గురైయ్యారు. తాగిన వారు రసాయనాల ప్రభావంతో ఆసుపత్రుల పాలైతే, కల్లు లభించక మానసిక ఆందోళనకు గురై మతిభ్రమించిన విధంగా ప్రవర్తించి ఆసుపత్రుల పాలైన వారు కొందరు. కల్లు ప్రియులపై ఇంతటి ప్రభావాన్ని చూపించే కల్తికల్లు వ్యాపారం కార్పోరేట్ వ్యాపారమైయింది. మండలంలో దాతాపూర్, సాయన్నగూడ, కేశవపల్లితాండ, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మినహ మిగత గ్రామలల్లో కల్లు దుకాణాలు కొనసాగుతున్నాయి. అయితే ఓక్కో గ్రామంలో రెండు, మూడు దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఈ దుకాణాలకు ఇతర ప్రాంతాలనుండి కల్లు సరఫరా జరుగుతోంది. గుట్టు చప్పుడు కాకుండా అర్థరాత్రి పూట కల్లు లారీలు గ్రామాల్లోకి చేరుకుని కల్లు పెట్టెలను దింపేసి వెళుతున్నాయి. ప్రస్తుతం మండలానికి శంకర్‌పల్లి మండలం రావులపల్లి నుండి కొన్ని గ్రామాలకు, సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ నుండి కొన్ని గ్రామాలకు కల్లు సరఫరా కొనసాగుతోంది. టీఎఫ్‌టీ లైసెన్స్ దారులు వారు స్థానికంగా లభించే ఈత చెట్ల ద్వార లభించే కల్లును తీసి ఎలాంటి రసాయనాల మిశ్రమం లేకుండా విక్రయించాలి. అయితే మండలంలో అందుకు భిన్నంగా కల్లు తయారి జరుగుతోంది. ఇతర ప్రాంతాల్లో తయారు చేసిన కల్లును విక్రయిస్తున్నారు. కల్లు ప్రియులకు స్వచ్ఛమైన కల్లు అంధించాలని తద్వార ఉపాధి పొందాలని ప్రభుత్వం గీతా కార్మికులకు లైసెన్స్‌లు అంధించడం జరిగింది. అయితే చేతికి మట్టి అంటకుండా లైసెన్స్‌లను కాంట్రక్టర్లకు తాకట్టు పెట్టి వారినే నమ్ముకున్న కల్లు ప్రియులు కాంట్రక్టర్లు సరఫరా చేస్తున్న కల్తికల్లు సేవించాల్సిన దుస్థితిని కలిగిస్తున్న తీరు విడ్డూరం. ఆరోగ్యం ఎమైన ఫర్వాలేదు కల్లు కావాల్సిందేనని లేదంటే ప్రాణాలు పైపైనే పోతాయనే స్థాయికీ అమాయక ప్రజలను తీసుకువచ్చారు. కల్లులేకుండా ఉండలేని విధంగా కల్లు ప్రియులను సిద్ధం చేశారు. రసాయనాలతో తయారవుతున్న కల్తి కల్లుకు భానిసలను చేసి వారీ ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చలగాట మాడుతున్న కల్లు వ్యాపారులకు కొందరు రాజకీయ నాయకులు కొమ్ముకాస్తున్నారు. దీంతో కాంట్రక్టర్లు గీతాకార్మికులను శాసించే స్థాయికి చేరుకున్నారు. లైసెన్స్‌లు ఇవ్వకుండా స్వంతంగా కల్లు తయారు చేసి విక్రయించే సాహసం చేస్తే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడే పరిస్థితిని సృష్టించారు. ఈ నేపథ్యంలో మనుసు చంపుకుని కొందరు గీతా కార్మికులు కాంట్రాక్టర్లకు లొంగిపోతున్న తీరు కొనసాగుతున్నది. కల్తికల్లు వ్యాపారం మాఫీయాగా తయారైయింది. ప్రశ్నిస్తే భౌతిక దాడులు చేయించే స్థాయికి చేరుకున్నారు. ఈ విధానం సాయాన్య ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న తరుణంలో ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాల్సిన అవసరము ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు. లేని పక్షంలో ప్రజల ఆరోగ్యానికీ భవిష్యత్తులో పూర్తి భాధ్యత వహించాల్సి వస్తుందనిహెచ్చరిస్తున్నారు. కల్తికల్లులో వినియోగించే రసాయనాలను తరలిస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కల్లు కల్తి జరుగుతోందని నిర్ధారణ జరిగిందని నమ్మవచ్చు. ఇకనైనా ఉన్నత అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉన్నది. మండలంలో కొందరు గీతా కార్మికులు ఈత వనాలను సహితం పెంచుతున్నారు కానీ వాటి నుండి స్వచ్ఛమైన కల్లు గీసి అంధిచడానికీ ఆసక్తి చూపడంలేదు. అందుకు కూడా కాంట్రాక్టర్లు జోక్యం చేసుకోవడమేనని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.





ఇటీవల పోలీసులు పట్టుకున్న మత్తు పదార్థం (ఫైల్)



వట్టిమీనపల్లిలో పెంచుతున్న ఈత వనం

# దేవాలయాలే టార్గెట్‌గా దాడులు

### షాద్‌నగర్‌లో హిందూ సంఘాల రాస్తారోకో, ధర్నా
### భజరంగ్‌దళ్ పిలుపుమేరకు హిందూసంఘాల ఆందోళన



షాద్‌నగర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, నవంబరు 23 (ప్రభాతవార్త) :** హిందూ దేవాలయాలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో శనివారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. ఫరూఖ్‌నగర్‌లోని బసవన్న ఆలయంలో శివలింగం మాయమైన ఘటనలో భజరంగదళ్ పిలుపు మేరకు హిందువాహిని, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పట్టణ ముఖ్య కూడలిలో మానవహారం నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా కొత్తకోట ధర్మశాస్త్ర పీఠాధిపతి శివానంద స్వామి, పలువురు హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆలయాలపై దాడులు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే దేవాలయాలపై దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. ఆలయంలో ఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా దాడికి పాల్పడిన దుండగులను పట్టుకోలేకపోయారన్నారు. విచారణలో నిందితులను గుర్తించి అనంతరం మతిస్థిమితం లేని వారిగా ముద్ర వేస్తున్నారని ఆరోపించారు. దేవాలయాలను కాపాడాలని ర్యాలీ నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. దేవాలయాలపై దాడి చేసిన వారిని గుర్తించకుండా, హిందువులపైనే ఆంక్షలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం కేవలం పోలీసులను వారి సభలకు, బందోబస్తులకే వాడుకుంటుందని విమర్శించారు. విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం
### బిజెపి జిల్లా అధ్యక్షుడు బోక్క నర్సింహారెడ్డి

**చేవెళ్ళ, నవంబర్ 23, ప్రభాతవార్త** రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని బిజెపి జిల్లా అద్యక్షుడు బోక్క నర్సింహారెడ్డి అన్నారు. మహరాష్ట్రలో బిజెపి కూటమికి 229 సీట్లుతో ఘన విజయం సాదించినందుకు చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం అదర్యంలో శనివారం చేవెళ్ళ మండల కేంద్రంలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా బిజెపి జిల్లా అద్యక్షుడు బోక్క నర్సింహరెడ్డి మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి బలోపెతనం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి,ప్రతాప్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, మల్గారి వైభవ్‌రెడ్డి,అంనతరెడ్డి,శర్వలింగం, ఇంద్రాసేనారెడ్డి,కుం చం శ్రీనివాస్‌రెడ్డి పాల్గోన్నారు.



## లగచర్ల ఘటనలో ప్రభుత్వం కక్ష్య సాధింపు

### ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు
### రాష్ట్ర బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్

**తాండూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం తాండూరులోని ఆయన కార్యలయంలో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంద పాలన కొనసాగిస్తుందని, లగచర్లలో జరిగిన ఘటనపై ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మా కంపెనీ కోసం 14వేల ఎకరాలు భూమి సేకరించిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దానిని తిరస్కరించి తన సొంత వారికోసం లగచర్లలో ఫార్మ్ సిటీని ఏర్పాటు చేసేందకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. దీనిపై ఎస్సి, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల ప్రజలు వ్యతిరేకించారని అన్నారు. ప్రభుత్వం కుట్రపూరితంగా ముందుకు సాగడంతో ప్రజలు తిరుగుబాటు చేశారని, ఈ ఘటనకు సంబందించి బీఆర్ఎస్ నేతలపై రుద్దడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే నరేంద్రరెడ్డిలపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో ఘోరంగా విఫలమైందని, మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలకు ఎగనామం పెట్టి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు.

## సరిహద్దు ప్రాంతాలు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** సమీష్టిగా కృషి చేసి సరిహద్దు ప్రాంతాలను అభివద్ధి చేస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. నవాంగ్గీ నుండి అల్లకోడ్ వరకు రూ.1.15 కోట్లతో రోడ్డు పనులకు శనివారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్ర వైద్య విద్య శాఖ మంత్రి శరణ్ ప్రకాష్ రుద్రప్ప పాటిల్ హాజరయ్యారు. ఆయనకు భారీ కాన్వాయ్ తో సరిహద్దు ప్రాంతంలో స్వాగతం పలికారు. పోతంగల్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, మంత్రి సహాకారంతో సరిహద్దు ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. బషీరాబాద్ మండల సరిహద్దు గ్రామం అయిన మైల్వార్ నుంచి కర్ణాటకలో గల ఆడ్కే గ్రామం వరకు అనుసంధానం చేస్తూ రోడ్డుకు కర్ణాటక ప్రభుత్వం సహకరించాలని మంత్రిని కోరారు. సేడం నుండి తాండూరు వరకు బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ, రోడ్ పనులు పూర్తయ్యాక అది జెట్టూర్, పోతంగల్, బషీరాబాద్ మీదుగా తాండూరుకు వచ్చేట్టు చూడాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తా ు ఎమ్మెల్యేగా గెలవడానికి మంత్రి తాండూరు లో కృషి చేయడం జరుగిందని సభలో గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాల నాయకులు, సరిహద్దు గ్రామాల ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు

**ముషీరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్‌యాదవ్‌లు పిలుపునిచ్చారు. శనివారం ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ముషీరాబాద్, హిమాయత్‌నగర్ మండలాలలో దరఖాస్తు చేసుకున్న 290 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ కార్పోరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, ముషీరాబాద్ ఎమ్మార్వో రాణాప్రతాప్‌సింగ్, బీజేపీ, బీఆర్‌ఎస్ డివిజన్‌ల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఎల్లప్పుడు రుణపడి ఉంటాం : కాంగ్రెస్ నేత నరేశ్



మంగళహారతులతో ఎమె మ్మెల్యే శ్రీగణేష్‌ను అభినందిస్తున్న 2వ వార్డు ప్రజలు

**కంటోన్మెంట్, నవంబర్ 22 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 1 ఎంజిడి నీటి సరఫరాను పెంచినందుకు నియోజకవర్గ అభివృద్ధికి రూ.303.64 కోట్లు విడుదల చేయించినందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌ను శనివారం 2వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేతలు, ప్రజలు మంగళహారతులతో అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. 2వ వార్డులోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత నరేశ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎసత్కరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ అదనంగా 1 ఎంజిడి నీటి సరఫరా చేయించినందుకు, 24 కోట్ల రూపాయలు నీటి బకాయిలు మాఫీ చేయించినందుకు తాము ఎల్లప్పుడు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు శ్యాంసన్ రాజు, మహబూబ్, బాల్‌రాజ్, రఫీక్, అంజనేయులు, స్వామి, యూసుఫ్, గౌస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటాం : లింగాని ప్రసన్న



అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లో బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

**అడ్డగుట్ట, నవంబర్ 22 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శనివారం అడ్డగుట్ట ఏ-సెక్షన్ గోకుల్ అపార్ట్‌మెంట్ సమీపంలో ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌వెల్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, ఎల్లయ్య, అమర్, దేవయ్య పాల్గొన్నారు.

### మెరుగైన వైద్యానికి ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే తలసాని



ఎల్.ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**అడ్డగుట్ట, నవంబర్ 22 ప్రభాతవార్త:** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళలకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అండగా నిలిచారు. మోండా డివిజన్ నాలా బజార్‌కు చెందిన లావణ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ బాధితురాలుకు కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు సిఎంఆర్.ఎఫ్. నుంచి 2 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు నాగులు, అమర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే తలసానిని కలిసిన ఆశా వర్కర్లు . . .

హెల్త్ విభాగంలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని కోరుతూ శనివారం ఆశా వర్కర్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల ప్రతినిధులు ఉమా దేవి, విజయలక్ష్మి, శశికళ, మానస, మమత, ధన తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ సున్నం

**పురానాపూల్, నవంబర్ 23ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ తెలిపారు. ఈమేరకు చిన్నబజార్, కబుతర్‌ఖానా తదితర బస్తీలలో చేపట్టిన సిసిరోడ్డు అభివృద్ధి పనులను ఆయన స్థానిక ప్రజలతో కలసి నాణ్యత పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు మహిముద్‌ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నైపుణ్యాలను అందించడమే లక్ష్యం

ఐఐటి భువనేశ్వర్ సంయుక్తంగా సెమీకండక్టర్ మరియు చిప్ డిజైన్ విభాగంలో అత్యాధునిక సాంకేతిక డిప్లమా కార్యక్రమాన్ని అందించబోతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను వి.ఎల్.ఎస్.ఐ లోని సెమీకండక్టర్ టెక్నాలజీ, అనలాగ్ డిజైన్, డిజిటల్ డిజైన్, వంటి అనేక విభాగాల యందు పరిశ్రమ సిద్ధంగా తయారు చేసేలాగా నైపుణ్యాన్ని అందించబోతున్నాన్నట్లు వెల్లడించింది.

# 1న పేరెడ్ గ్రౌండ్‌లో మాలల సింహగర్జన సభ



మాట్లాడుతున్న జి.చెన్నయ్య

**సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** డిసెంబరు 1వ తేదీన 'మాలల సింహ గర్జన సభ' సికింద్రాబాద్‌లోని పేరెడ్ గ్రౌండ్ (జింఖానా) లో లక్షలాది మంది మాలలు, మాల ఉపకులాలతో నిర్వహిస్తున్నామని, దీనికి మాల సమాజం యావత్ పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్ జి.చెన్నయ్య కోరారు. కొంత మంది మాదిగ నాయకులు మాలలను తప్పుదారి పట్టించేందుకు పేరెడ్ గ్రౌండ్ సభను తాము కూడా నిర్వహిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారని, ఇలాంటి కవ్వింపు చర్యలకు మాదిగలు మానుకోవాలని ఆయన సూచించారు. మాదిగలు ఎప్పుడు సభలు, సమావేశాలు పెట్టుకున్న తాము ఏనాడా ఇలా ప్రవర్తించలేదని ఆయన మీడియాకు చెప్పారు. మాలలంతా క్రమశిక్షణ కలిగిన సైనికుల వలే 1వ తేదీన పేరెడ్ గ్రౌండ్‌లో జరిగే గర్జన సభలో పాల్గొనాలని, మాలలను ఎవరైన రెచ్చగోట్టిన సంయమనం పాటించాలని కోరారు. మాలల స్థితి గతులపై పాలక, ప్రతి పక్షాలతోపాటు పౌర సమాజానికి తెలియజేయడానికి ఈ గర్జన సభను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాంచందర్, లింగస్వామి, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కాంగ్రెస్

-రాష్ట్ర బిజెపి నాయకుడు బాల్ రెడ్డి ధ్వజం

**అత్తాపూర్ నవంబరు23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో హిందూ మందిరాలలో ఉన్న విగ్రహాల ధ్వంసం పట్ల రాష్ట్ర బిజెపి నాయకుడు బాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సికింద్రాబాద్ మొదలుకొని తాజాగా భూపాలపల్లి జిల్లా లో హనుమంతుని విగ్రహ ధ్వంసం వరకు జరిగిన దాడుల్లో ఇప్పటివరకు ఒక్క నిందితుడి పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించకుండా ఉండడమే ఇటివంటి ఘటనలు జరగడానికి కారణం అని అన్నారు. తమ పార్టీ ఎంపీలు ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకుని, సంబంధం లేకపోయినా పక్క జిల్లాల్లో కాపలా కాసి అడ్డుకుని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. అసలు హిందూ మందిరాల మీద ఇటువంటి దాడులు ఎందుకు జరుగుతున్నాయి. ఎవరు చేస్తున్నారు, ఏ కారణం కోసం చేస్తున్నారు. అనేది తేల్చి తమ చితశుద్ధి నిరూపించుకోవాలి అన్నారు. ప్రజా సమస్యల కోసం తాము రోడ్డు పైకి వస్తే శాంతి భద్రత పేరు చెప్తున్న పోలీస్ లు, హిందూ మందిరాల పై దాడులు శాంతి భద్రతలకి విఘాతం కాదా అని ప్రశ్నించారు. అమ్మవారి గుడి దగ్గర నుండి హనుమంతుని గుడి వరకు ధ్వంసం అవుతుంటే తెలంగాణ హిందువుల మనోభావాలు దెబ్బతింటుంటే, రేవంత్ రెడ్డి సర్కార్ చోద్యం చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసం చేస్తున్న వారిని శిక్షించకుండా, వారి మానసిక పరిస్థితి సరిగా లేదని చేతులు దులుపుకోవడం సరికాదు అన్నారు. హిందువుల ఓర్పుకి కూడా ఒక హద్దు ఉంటుందని, తమ సంస్కృతి, తాము నమ్మిన దైవ విగ్రహాలు ధ్వంసం అవుతుంటే ఇక చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు. హోమ్ శాఖ స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నతస్థాయి సమీక్ష చేసి, వరుసగా జరిగుతున్న ఈ దాడులని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులతో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:** అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందచేశారు. శనివారం హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన కార్పోరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్ గౌడ్, ఎమ్మార్వో బి.వీరబాయితో కలసి 104 మందికి కళ్యాణలక్ష్మి, 78 మందికి షాదీముబారక్ మొత్తం 182 మంది లబ్దిదారులకు చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేత్రపర్వం యువన కూచిపూడి రంగప్రవేశం

**నాంపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త :** బాల్యం నుండే భారతీయ శాస్త్రీయ సంప్రదాయ కళలపై అమితాశక్తితో ఆర వయేటనే తల్లిదండ్రులు ధర్మశీలన్, షన్ముగప్రియల ప్రోత్సా హంతో కళాకారిణి యువన కూచిపూడి నృత్యశిక్షణ ప్రఖ్యాత నాట్యగురువు నీహంత్రిరెడ్డి వద్ద ప్రారంభించి సంపూర్ణంగా పరిణతిపొంది తన కూచిపూడి రంగప్రవేశం నేత్రపర్వం కావించనుంది. ఈమేరకు అక్షధ స్కూల్ ఆఫ్ పెర్ఫామింగ్ ఆర్ట్స్ నిర్వహణలో 24 ఆదివారం రాత్రి బషీర్‌బాగ్‌లోని భా రతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో డి.యువన కూచిపూడి రంగప్రవేశం ముందుగా సంప్రదాయ ప్రార్థన వాణిపరాకుతో ప్రారంభించి ప్రఖ్యాత నాట్యగురువు డా. శోభానాయుడు విరచిత ప్రణామ్యమహం; కృష్ణం కలియసకి అంశాలు; డా. వెంపటి చినసత్యం విరచిత భామాకలాపం; పరులన్నమాట అంశాలు; ప్రముఖ నాట్యగురువు నీహంత్రిరెడ్డి విరచిత కా వ , మఝ్ మహర పండరి అంశాలను లయబద్ధంగా అద్భు త హావ భావాలను ఒలికిస్తూ కూచిపూడి నృత్యప్రదర్శన కా వించనుంది. కొరియోగ్రఫీ గురువు నీహంత్రిరెడ్డి, నట్టు వాంగం రేణుకా ప్రసాద్-నీహంత్రిరెడ్డి; గాత్రం స్వేతప్రసాద్, మృదంగం వి.శ్రీధరాచారి, వయోలిన్ సాయికుమార్, వేణువు ఉమా వెంకటేశ్వర్లు, తబల డా. ఆర్.శ్రీకాంత్‌లు అద్భుత వాద్యసహకారం అందించనున్న ఈ కూచిపూడి నృత్యప్రదర్శనకు అధికసంఖ్య కళా నృత్యప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ప్రదర్శనను ఆస్వాదించి కళాకారిణి యువనను ప్రోత్స హించి శుభాశీస్సు లందించాలని ఆమె తల్లిదండ్రులు కోరారు.

### బాలానగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త** ఇటీవల జరిగిన జార్ఖండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల నగర్‌లోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో శనివారం జార్ఖండ్‌లో పార్టీ విజయానికి కేరళలోని వయనాడ్‌లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సంజీవ, తూము మనోజ్, రాజేందర్, శివ చౌదరి, అరుణ్, నయీమ్, నరేందర్, రమణ, బాలరాజు, సతీష్ గౌడ్, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

**పేట్ బషీరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం శ్రీవాణి స్కూల్ కల్వర్ట్ ప్రక్కన దూలపల్లిలో ఎవరో గుర్తు తెలియని మగ మనిషి 35 నుంచి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి పడి ఉన్నాడు. మెడలో నల్లపూసల దారం, కుడి చెవికి కమ్మ ధరించి ఉండి, ఛాతీపై అమ్మ నాన్న పచ్చబొట్టు, చేతేల మీద పచ్చబొట్లు కలిగి ఉన్నాడని తెలిపారు. మెరూన్ కలర్ టీషర్ట్, గోధుమరంగు గల ఫ్యాంట్ ధరించాడు. ఆచూకీ తెలిసిన వారు పేట్ బషీరాబాద్ పోలీసులు స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

### ఆలయాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి : డిసిపి రష్మిపెరుమాల్



ఆలయాల ప్రతినిధులతో సమావేశమైన నార్త్‌జోన్ డిసిపి రష్మిపెరుమాల్

**కంటోన్మెంట్, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఆలయాల నిర్వాహకులు దేవాలయాలపై ఎలాంటి దాడులు జరుగకుండా ఉండేందుకు అ ప్రమత్తంగా ఉండాలని ఉత్తర మండలం డిసిపి సాధన రష్మిపెరుమాల్ తెలిపారు. శనివారం డైమాండ్ పాయింట్ సమీపంలోని గాయిత్రి గార్డెన్‌లో ఆలయాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. దేవాలయాల పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. దేవాలయాలు, చర్చీలు, మజీద్‌లు వంటి ప్రార్థన మందిరాల్లో ఎలాంటి ఘటనలకు తావులేకుండా సీసీటీవి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఆలయాల వద్ద సెక్యూరిటీ, గేట్లు, గ్రిల్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి యూషఫ్ పి.అశోక్, ఏసీపీలు గోపాల కృష్ణమూర్తి, సుబ్బయ్య, రమేశ్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మి నారాయణ రెడ్డి, సర్దార్ నాయక్, ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, దేవాలయాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

### చార్మినార్‌లో బిజెపి నాయకులు సంబరాలు



కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బిజెపి కార్యవర్గ సభ్యురాలు షబానా మోమిన్, సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరసత్ అలీ బాక్రీ

**చార్మినార్, నవంబరు 23 ప్రభాతవార్త :** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం దారుషిఫాలో బిజెపి నాయకులు శనివారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు. దారుషిఫాలో నిర్వహించిన సంబరాల కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ బిజెపి కార్యవర్గ సభ్యురాలు షబానా మోమిన్, సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీలు మాట్లాడుతూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో మహాయుతి కూటమి అపూర్వ విజయం సాధించిందని, మహారాష్ట్ర ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటే ఉన్నారని తెలిపారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, మహ్మద్ వసీముద్దీన్, రవీంద్ర నాద్ రవి, దియానాథ్ అలీ ఖాన్, నిస్సార్ అహ్మద్, వజాహత్ హుస్సేన్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

### ఒ.యూ బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజ్‌లో సందడిగా విరాసత్ వేడుక



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డా. వెన్నెల, మాట్లాడుతున్న ప్రొ.జాంగీర్ తదితరులు

**తార్నాక, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధ్యక్షులు ప్రొ.వై.జాంగీర్ ఆధ్వర్యంలో శనివారం విరాసత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డా.వెన్నెల గద్దర్ పాల్గొని మాట్లాడుతూ కష్ట జీవి జీవన విధానమే సమాజ సాంస్కృతిలో ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి అత్యున్నత మానవీయ విలువలు కల్గిఉన్నదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా వివిధ రకాల డ్రెస్‌లతో కలరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొ.శ్రీరాములు, ప్రొ.స్మితా సాంబ్రాణి, బీఓఎస్ అధ్యక్షులు డా.విద్యాసాగర్ రావు, డా.సమున్నత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నగల కొరకు మహిళ హత్య..

-సిసి పుటేజి, జిరో టికెట్ ఆధారంగా నిందితురాలి గుర్తింపు



వివరాలు వెల్లడిస్తున్న డిసిపి కోటిరెడ్డి, చిత్రంలో ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు.



నిందితురాలి వద్ద స్వాధీనం చేసుకున్న నగలు

**దుండిగల్, నవంబర్ 23 ప్రభాతవార్త:** దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 14న బహాదూర్‌పల్లి కాకతీయ లేఅవుట్‌లో ఓ మహిళ హత్యకు గురైన విషయం విదితమే. కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తును చేపట్టిన పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను డిసిపి కోటిరెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా, బాన్సువాడకు చెందిన అంజమ్మ(44) అదే ప్రాంతానికి చెందిన బూసి బోయిన గంగామణి(40) పరిచయస్తులు. ఇరువురు రోజువారి కూలిపనులకు వెళ్తుంటారు. అంజమ్మ నగలపై గంగామణి కన్నుపడింది. నగలను ఏలగైనా దోచుకోవాలని భావించిన గంగామణి ఈనెల14న అంజమ్మకు మాయమాటలు చెప్పి బాన్సువాడ నుండి ఆర్టీసి బస్సులో బోధన్, నర్సాపూర్ మీదుగా గండిమైసమ్మకు చేరుకుంది. అదే ప్రాంతంలో ఉన్న కల్లుకాంపౌండ్‌లో ఇరువురు కల్లు సేవించారు. అనంతరం సమీపంలోని కాకతీయ లేఅవుట్‌లోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్ళి అంజమ్మ తలపై కర్రతో బలంగా కొట్టింది. మృతి చెందినట్లు నిర్ధారించుకున్న తరువాత పుస్తెలు, కాళ్ళ పట్టీలు, మెట్టెలు, తీసుకొని అక్కడి నుండి గంగామణి పరారైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గండిమైసమ్మ వద్ద సిసిపుటేజీ పరిశీలించి హతురాలితో పాటు మరో మహిళ ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. హతురాలి వద్ద లభించిన ఆర్టీసి జిరో టికెట్ భోధన్ డిపోగా గుర్తించి అక్కడి సిసిపుటేజీలు పరిశీలించిగ అంజమ్మ, గంగామణి ఇరువురు కలిసి ఉన్నారు. అక్కడి నుండి నర్సాపూర్, గండిమైసమ్మ వరకు ఇరువురు ఉన్నట్లు తేలింది. తిరుగు ప్రయాణంలో గంగామణి మాత్రమే ప్రయాణం చేసినట్లు గుర్తించారు. దీంతో గంగామణిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించింది. నగల కోసమే హత్య చేసినట్లు పేర్కొంది. దీంతో నిందితురాలి వద్ద నగలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. గతంలోనూ పలు దొంగతనాల కేసులో గంగామణి నిందితురాలి కేసు నమోదైనట్లు తెలిపారు. కాగా కేసు చేధించడంలో ఆర్టీసి జిరో టికెట్, సిసి పుటేజిలు అత్యంత కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో సిఐ సతీష్, డిఐ సతీష్, ఎస్సై శంకర్, ఎస్సై రామ్మోహాన్‌రెడ్డి, క్రైమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి కేసును చేధించినందుకు వారి అందరికి అభినందనలు తెలియజేశారు.

# సర్వేకు అన్నివర్గాల నుంచి అనూహ్య స్పందన

-వినతులు, సూచనలు ప్రభుత్వానికి నివేదిస్తాం

-రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్



**హైదరాబాద్, నవంబర్ 23** అన్ని వర్గాల ప్రజల నుండి సర్వేకు అనూహ్య స్పందన రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన బహిరంగ విచారణ అనంతరం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ కుల సంఘాలు, వ్యక్తులు నుండి 90 దరఖాస్తులు అందాయని తెలిపారు. కమిషన్ ఇప్పటికే ఉమ్మడి 9 జిల్లాల్లోని పర్యటనలు చేసి చివరిగా హైదరాబాద్ జిల్లాలో కమిషన్ బహిరంగ విచారణ చేపట్టామని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అన్ని వర్గాల ప్రజలు చురుకుగా పాల్గొని సమాచారం అందించటం వల్ల ఇప్పటివరకు రాష్ట్ర మొత్తంలో 87.1 శాతం సర్వే జరిగిందని అలాగే జిహెచ్ఎంసిలో 65.4 శాతం పైగా సర్వే జరిగిందని తెలిపారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా సమగ్ర కుటుంబ సర్వేలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. బిసిలలో ఎక్కువ కులాల్లో ఆధిపత్యం ఉందని, ఉప కులాలకు అదిశగా ప్రాధాన్యత కల్పించాలని కుల సంఘాల సభ్యులు వివరించారు. అన్ని రంగాల్లో బిసిల అభ్యున్నతికీ చేపట్టే పలు అంశాలపై కమిషన్ అన్ని జిల్లాల వారీగా నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రజక, ఆరె కటిక, వడ్డెర, గంగపుత్ర, నాయి బ్రాహ్మణ అలాగే ముస్లింలు పలు సమస్యలపై అలాగే గతంలో 26 కులాల రద్దు తిరిగి పరిశీలన చేసి న్యాయం చేయాలని కుల సంఘాల నాయకులు అర్జీలను అందించారాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మీ రంగు, తిరుమలగిరి సురేందర్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ముఖుంద రెడ్డి, డిఆర్ఓ వెంకటాచారి, ఆర్డీఓలు సాయిరాం, రామకృష్ణ, ఉప సంచాలకులు బిసిసంక్షేమశాఖ ఆశన్న తదితరులు పాల్గొన్నారు

# రెండువారాల్లో మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

- రాష్ట్ర మున్సిపల్ పాలన కమిషనర్ శ్రీదేవి



కమిషనర్ శ్రీదేవికి వినతిపత్రం సమర్పిస్తున్న ప్రభాకర్‌యాదవ్, వెంకట్ గోపాల్ తదితర నాయకులు

**నాంపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త :** మున్సిపల్ ఉద్యోగులు 15రోజులు ఓపిక పట్టండి.... మీ సమస్యలు పరిష్కరిస్తానని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పాలన కమిషనర్ శ్రీదేవి భరోసానిచ్చారు. మున్సిపల్‌శాఖ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి కృతనిశ్చయంతో ఉన్నామని, మీ సమస్యలను పరిశీలించి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఉద్యోగులు ప్రస్తావించిన సమస్యలను ఓపికగా విని త్వరితగతిన వాటిని నెరవేరుస్తానని హామీనిచ్చారు. ఈమేరకు శనివారం తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు జి.ప్రభాకర్ యాదవ్ సారధ్యంలో ప్రతినిధి బృందం కమిషనర్ శ్రీదేవి కలిసి తమ సమస్యలు, వాటి పరిష్కారానికై వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ ఉద్యోగుల సర్వీస్ నిబంధనలను సవరించి స్కేల్స్ వ్యత్యాసాలను తొలగించి సూపరింటెండెంట్‌గా పదోన్నతులు కల్పించాలని కోరారు. మేనేజర్ స్థాయి నుండి మున్సిపల్ కమిషనర్ స్థాయి వరకు వెళ్లడానికి రోస్టర్ పాయింట్ ప్రకారం ఇతర శాఖల వారికి నిష్పత్తి తగ్గించి మున్సిపల్ శాఖ మేనేజర్లకు, ఆర్‌ఓలకు ప్రస్తుత నిష్పత్తిని ఎక్కువచేసి మున్సిపల్ కమిషనర్లుగా నియమించాలని, ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్ తర్వాత సూపరింటెండెంట్లుగా పదోన్నతులు కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ గోపాల్ పాల్గొన్నారు.

### గిరిజనుల భూములు లాక్కోవాలని అనుకోవడం సరికాదు

-సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్




సమావేశంలో మాట్లాడుతన్న సంజీవ్‌నాయక్

**హైదరాబాద్, నవంబర్ 23,ప్రభాతవార్త:** ఫార్మా కంపెనీల ఏర్పాటుకు లగచర్లలో గిరిజనుల భూములను లాక్కోవాలని అనుకోవడం సరికాదని సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్...లగచర్ల వెళ్తుంటే తమరిని అన్యాయంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు లాక్కుంటారో ఏమో అని తిరగబడిన మాట వాస్తవమే అని అన్నారు. ఆ విషయం కలెక్టర్ స్వయంగా చెప్పారని అన్నారు. పోలీసులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఆరోపించారు. లగచర్ల ఘటనలో ప్రభుత్వమే కావాలని రెచ్చగొట్టిందని అన్నారు. వెంటనే భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి లంబాడీలపై ఏ ఒక్క చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తిరుపతి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ ఇంటికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. తండాల లో తిరగాలంటేనే భయంతో పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. చాలామంది భయంతో ఇల్లు కాళీచేసి వెళ్లిపోయారని అన్నారు. లగచర్లలో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూడాలని ఆయన అన్నారు.

### జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

**పేట్ బషీరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఆరోగ్య సమస్యలతో జీవితంలో విరక్తి చెందిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజారపు పార్వతి (39)కి 20 సంవత్సరాల క్రితం జీడిమెట్ల గ్రామానికి చెందిన లక్ష్మయ్యతో వివాహం జరిగింది. పెళ్లి అయిన తరువాత ఆమె పిల్లలకు కొరకు మందులు వాడింది. 10 సంవత్సరాలకు ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఆ మందుల దుష్ప్రభావాలతో ఆమె వెరికోసిస్, ఎముకల బలహీనతతో అనారోగ్యానికి గురయ్యింది. అంతేకాకుండా 3 సంవత్సరాల క్రితం ఆమె బట్టలు ఉతుకుతున్నప్పుడు జారి కిందపడిపోగా, కుడికాలు విరిగింది. భర్త కూడా గుండె సమస్యతో బాధపడుతున్నాడు. ఇవన్నీ ఆమె తలుచుకుని జీవితంపై అసహ్యంతో ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తన కుమార్తె వాత్సల్య పాఠశాల నుండి వచ్చి తలుపు కొట్టగా, తలుపు తీయకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహాయంతో తలుపులు పగులగొట్టి చూడగా కుమార్తె చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### సిద్ధివినాయక జనరల్ స్టోర్‌లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 23, ప్రభాతవార్త** కెపిహెచ్‌బి పోలీసులు శనివారం కూకట్ నకిలీ అల్లం వెల్లుల్లి పెస్ట్‌ను విక్రయిస్తున్నారనే పిర్యాదును స్వీకరించి ఉదయం సిద్ధివినాయక జనరల్ స్టోర్‌పై ఆకస్మిక దాడి నిర్వహించి 35 కిలోల నకిలీ అల్లం వెల్లుల్లి పెస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్‌బి కాలని మార్కెట్ రోడ్డులోని సిద్ధివినాయక జనరల్ స్టోర్‌లో గడువు ముగిసిన, నకిలీ అల్లం వెల్లుల్లి పెస్ట్‌ను విక్రయిస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని అదే ప్రాంతానికి చెందిన ఎం. సురేంద్ర పోలీసులకు పిర్యాదు చేశాడు. దీంతో ఎస్ఐ సుమన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సిద్ధివినాయక జనరల్ స్టోరుపై అకస్మికదాడీ నిర్వహించగా నకిలీ వెల్లుల్లి డబ్బాలు, గడువు ముగిసిన వెల్లుల్లి డబ్బాలు దర్శనమిచ్చాయి. దీంతో షాపు యజమాని ఓం ప్రకాష్‌ను పోలీసులు ప్రశ్నించగా గడిచిన ఆరు సంవత్సరాల కిందట దీపక్ అనే వ్యక్తి పరిచయం చేసుకొని తక్కువ ధరలకు అల్లం వెల్లుల్లి పెస్ట్ తయారు చేసి సప్లై చేస్తున్నాడని వాటిని కొని ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. దీంతో అతని వద్ద నుంచి వివిధ పేర్లతో ఉన్న ఐదు కేజీల డబ్బాల నుంచి రెండువందల గ్రాముల డబ్బాల వరకు ఉన్న 35 కిలోల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును స్వాధీనం చేసుకున్న పోలీసులు మూసాపేట సర్కిల్ ఫుడ్ సెఫ్టీ అధికారులకు అప్పగించారు.



గట్టు ఇప్పల పల్లి లోని పాఠశాల పరిశీలిస్తున్న డిప్యూటీ తాసిల్దార్ సంతోష్

## పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**గ్రామ స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ తహసిల్దార్ సంతోష్**

**తలకొండపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గట్టుపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, తలకొండపల్లి డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ అన్నారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పల పల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను చూసి గ్రామ పంచాయతీ సిబ్బందిని పిలిపించుకొని చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ఎలాంటి ఆ క్రమాలు అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించారు.

## మార్కెట్ యార్డులో పందుల బెడద

**ఆమనగల్లు, నవంబర్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులు నిల్వ చేసుకుంటున్న వరి ధాన్యం పందుల పాలవుతుంది. రైతుల ఆరబోసుకుంటున్న వరి ధాన్యంపై పందులు పెద్ద సంఖ్యలో వచ్చి మెక్కుతున్నాయి. పందుల నుండి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడవలసిన పరిస్థితి నెలకొంటుంది. రోజంతా దాన్యమును ఆరబెట్టుకొని పడిగాపులు కాస్తున్న రైతన్నకు రాత్రి వేళల్లో పందుల దాడులు మరొక సమస్యగా మారిపోతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పందుల బెడద నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని రైతులు మార్కెట్ యార్డ్ నిర్వాహకులపై ఒత్తిడి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పందుల పెంపకం దారులు పట్టణంలో సేకరించిన వ్యర్థాలను తీసుకువచ్చి మార్కెట్ యార్డులోని ఒకచోట డంపింగ్ చేస్తుండడంతో పందులు అక్కడే తిష్ట వేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడే జీవిస్తున్న పందులు ఇష్ట రాజ్యాంగ సంచరిస్తూ రాత్రి వేళల్లో వరి ధాన్యం తినడానికి పందులు గుంపులు గుంపులుగా వచ్చి నష్టపరుస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా మార్కెట్ యార్డ్ అధికారులు పందుల నివారణ చర్యల కోసం వాటి పెంపకం దారులపై తగిన చర్యలు తీసుకోవాలని సహాయం కోరుతూ అటు మున్సిపల్ కార్యాలయానికి ఇటు పోలీస్ శాఖకు ఫిర్యాదు చేసి వినతి పత్రం అందజేశారు. కానీ శాఖల మధ్య సమన్వయ లోపం ఏర్పడడం పందులు బెడద అరికట్టలేకపోయినట్లు రైతులు ఆరోపించారు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యమును పందుల పాలు చేసుకోవడం బాధగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి పందుల బెడద నివారించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## అంతర్గతంగా అట్టడుకుతున్న గ్రామాలు

**ఈ విపత్తును ప్రభుత్వమే సామరస్యంగా పరిష్కరించాలి**

**నవాబుపేట నవంబర్ 23, ప్రభాతవార్త:** రెండు బలమైన సామాజిక వర్గాల మధ్య సోషల్ మిడియా వేదికగా పరోక్షయుద్ధం కొనసాగుతోంది. ఈ విపత్తును ప్రభుత్వమే సామరస్య పూర్వకంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిజర్వేషన్ల వర్గీకరణ పేరుతో రెండు సామాజిక వర్గాలు పరుషా పదజాలంతో ఆరోపణలు గుప్పించుకుంటూ గ్రామాల్లో కల్లోల వాతావరణానికీ దోహదం చేస్తున్నారు. ఈ రబస చిలికి చిలికి గాలివానలా మారకముందే ప్రభుత్వం సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉన్నదని మేధావి వర్గంభావిస్తోంది. రిజర్వేషన్లను వర్గీకరించి ఫలితాలను అన్ని సామాజిక వర్గాలు సమానంగా పంచుకుందామని ఒక వర్గం, వర్గీకరణ పేరుతో విడదీయవద్దని మరో వర్గం వాదించుకుంటూ పరోక్ష యుద్ధం కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఈ రెండు సామాజిక వర్గాల మధ్య రోజు రోజుకు దూరం మరింతగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. నిన్న మొన్నటిదాక కలిసి ఉన్నవారు కొంత ఎడబాటును దూరాన్ని పాటించడంతో వ్యత్యాసం కొట్టోచ్చినట్లు కనిపిస్తోంది. పట్టణాలలో దీని ప్రభావం ఉన్నప్పటికి బహిర్గతమైన తీరు అంతగా కనిపించదు. గ్రామాల్లో త్వరగతిన మార్పు కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది. ఈ విషయం సున్నితమైనది కావడంతో ఇతర సామాజిక వర్గాలు కూడా ఎందుకొచ్చిన గొడవ అంటూ అంతగా స్పందిండం లేదు. కానీ రెండు వర్గాల మధ్య పచ్చిగడ్డి వేస్తే బగ్గుమంటోంది. ఈ విధానం ఎక్కడి వరకు దారి తీస్తుందనే విషయం ఆందోళనకు గరిచేస్తుం దని పరిశీలకులు భావిస్తున్నారు. సమస్యను ఎంత త్వరగతిన పరిష్కరిస్తే అంత మంచిదని సూచన చేస్తున్నారు. ప్రస్తుతం కొసాగుతున్న పరోక్ష యుద్ధానికి తెరదించకపోతే ప్రత్యక్ష యుద్ధ వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం సమస్యను సామరస్యపూర్వకంగా సత్వరమే పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

### ఎమ్మెల్యేతోపాటు పలువురికి శ్యామ్ సుందర్‌రెడ్డి శుభాకాంక్షలు



**తలకొండవల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజక వర్గం తలకొండపల్లి మండలం లింగరా వుపల్లి గ్రామపం చాయతీ రామకృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి శ్యాంసుం దర్‌రెడ్డిని ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోసం సహకరించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి , ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి గారికి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి, తలకొండపల్లి పిఏసి ఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి గారికి సహకరించిన ప్రతి నాయకునికి లింగరావుపల్లి రామకృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఎదులాబాద్‌లో ఒడిశా బృందం పర్యటన

ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో శనివారం ఒడిశా ప్రతినిధుల బృందం పర్యటించింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఎస్ఐఆర్‌డి సిబ్బంది, ప్రజాప్రతినిధులు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. టిజిఐఆర్‌డి ద్వారా మేడ్చల్ డిఆర్‌డిఓ సాంబశివరావు ఆధ్వర్యంలో వారు ఎదులాబాద్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రం నైబర్‌హుడ్ సెంటర్‌ను సందర్శించారు. కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగుల చిన్నారులకు సెర్ప్ సమన్వయం ద్వారా ప్రస్తుతం 35 మంది చిన్నారులకు ఫిజియోథెరపీస్ట్, స్పెచెదెర్పట్ ద్వారా వికాసం పెంపుదలకు సాధన చేయిస్తున్నట్లు డిఆర్‌డిఓ వివరించారు. బుద్ధిమాంధ్యత, మానసిక వికలాంగ పిల్లలతో వారి ఎదుగుదల ఏవిధంగా ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలు చేపడుతున్న వ్యాపార కార్యక్రమాలను వారు సందర్శించారు. ఒడిశా రాష్ట్రంకు చెందిన జడ్పీటీసీ సంపత్‌రావు, సరస్వతీ, అశితోష్‌మిశ్రా, సర్పంచ్ ప్రమోద్‌కుమార్ దావా, సొనెపాట్, సొంనాథ్‌సాహు, ఎంపీటిసి సుద్రర్‌ఘడ్, జ్యోతి, మేడ్చల్ డీపీఎం సురేఖ, ప్రభాకర్, ఘట్‌కేసర్ ఎంపీడీఓ ఎల్.గీతారెడ్డి, ఎంపిఓ రవినాయక్, ఏపీఎం మాధురి, తావుర్యానాయక్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్ల నిర్మాణానికి తగిన ప్రాధాన్యత

### ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు,నవంబర్ 23 ,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్ల నిర్మాణానికి తగిన ప్రాధాన్యతను ఇస్తుందని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని చింతల్‌పల్లి గ్రామానికి ఎంఆర్ నిధులకింద మంజూరి అయిన రూ.కోటి 44లక్షల నిధులతో గ్రామంనుండి ఆర్అండ్‌బి వరకు నిర్మించిన బిటిరోడ్డు,గేట్‌నుండి బాకాపూర్ గ్రామానికి రూ.కోటి 5లక్షల నిధులతో నిర్మించిన బిటిరోడ్డును పార్టీ నాయకులతో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాడని వివరించారు.గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు.పరిగి నియోజకవర్గంలో రూ.260 కోట్లు రైతులకు రణమాఫీ అయ్యిందన్నారు.ఇప్పటికే పూడూరు మండలంలో రూ.3100 కోట్ల నిధులతో నేవీరాడార్ స్టేషన్ ఏర్పాటుకు భూమిపూజ చేసినట్లు వివరించారు.దీని ద్వారా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు.ఇందిర్మ ఇళ్లకోసం అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా పార్టీ కార్యకర్తలు కృషిచేయాలన్నారు.పార్టీకోసం పనిచేసిన వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.రఘునాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శులు, రాకంచెర్ల పెంటయ్య సోమన్‌గుర్తి శ్రీనివాస్,శ్రీనివాస్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్,మాజీ ఎంపిటిసి వై నర్సింలు,మాజీ సర్పంచ్ రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్త,శ్రీశైలంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి,వెంకటయ్య, వీరేష్, రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



పూడూరు మండలం చింతల్‌పల్లిలో బిటిరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి,నాయకులు తదితరులు

## విజయవంతంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



సర్వే వివరాలను తీసుకుంటున్న ఎంపీడీవో వెంకన్ గౌడ్

**బొంరాస్‌పేట్,నవంబర్ 23,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతుందని ఎంపీడీవో వెంకన్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 89 శాతం సమగ్ర కుటుంబ సర్వే జరిగిందన్నారు. ఇప్పటివరకు సర్వే పూర్తయిన వివరాలను తమకు అందజేయాలని ఆయన సూచించారు. సర్వే అనంతరం 15 మంది డాటా ఆపరేటర్లతో 11 సిస్టమ్స్ ద్వారా సోమవారం నుండి పూర్తిస్థాయిలో వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఉపాధ్యాయులు



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 23,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని యుపిఎస్ నందర్పూర్ పాఠశాలలో డిజిటల్ టీవీ సోలార్, ప్యానెల్ బ్యాటరీ బ్యాకప్, పరిశుభ్రమైన నీరు అందించడానికి ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. యూత్ ఫర్ సేవా సహకారంతో పుండరీకాక్ష, యూత్ ఫర్ సేవా సభ్యులు సతీష్ రంగంపేట ద్వారా స్టేట్ స్ట్రీట్ కంపెనీ సహాయ సహకారాలతో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో వాటిని పాఠశాలలో అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యావంతులు వేదిక నాయకులు గౌరారం గోపాల్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయ్య, ఏర్పుమల్ల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, జీవన్ కుమార్, రాజ్ కుమార్, స్రవంతి, కిషన్ పాల్గొన్నారు. యూత్ ఫర్ సేవా సంస్థ యొక్క సంపూర్ణ సహకారంతో స్టేట్ వారిచే ఐదు లక్షల విలువగల ఆర్ఓ ప్లాంట్ తో పాటు డిజిటల్ టీవీని ఏర్పాటు చేసి తర్వాత విద్యార్థిని విద్యార్థులకు ప్లే మెటీరియల్‌ను వారికి కావాల్సిన మౌలిక వసతులన్నింటిని సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని రవీందర్ గౌడ్ తెలియజేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాల నుండి యూత్ పర్ సేవా సహకారంతో బ్యాగుల పంపిణీ, ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ, కరోనా సమయంలో ఆక్సిజన్ మిషన్ల పల్స్ మీటర్లు అందించడం జరిగిందన్నారు.

## ఉపాధ్యాయుల ఉదారత

**తాను పనిచేసే పాఠశాల ఉన్నతికి రూ.60వేల విరాళం**



ప్రధానోపాధ్యాయునికి నగదు ఇస్తున్న దుర్గభవాని, గోరీ, ఇతర ఉపాధ్యాయులు

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :** తన పని తాను చేసుకుని వెళ్లిపోయే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్న కాలంలో, తన పాఠశాల బాగుపడాలని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించి, ఆ పాఠశాల అభ్యున్నతి కోసం ఉపాధ్యాయులు ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళ్లితే షాబాద్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తాళ్లపల్లిలో బయో సైన్స్ ఉపాధ్యాయురాలుగా దుర్గాభవని, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు గ్లోరిలు విధులు నిర్వహిస్తున్నారు. వీరు తమ పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తే చదువుతో పాటు క్రీడలు ఇతర రంగాల్లో రాణిస్తారని ఉద్దేశ్యంతో దుర్గభవాని రూ.40వేలు, గ్లోరీ రూ.20వేలు ఆర్థికసాయం శనివారం అందజేశారు. అలాగే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం తమ శక్తిమేర ఆర్థిక సహాయం చేస్తూ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బాత్‌రూంలు, విజ్ఞాన పరికరాలు, తాగునీటి వసతి వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. తమ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయమని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వీరిని ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకునేలా నిలిచారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, కిరణ్మయి, శోభరాణి, లలిత, మంజుల, మొగులయ్య, బాలకృష్ణ, సీత, బిక్షపతి ఉన్నారు.

## రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తాం మచ్చలేని పాలనను అందిస్తాం

**ఏఎంసీ చైర్ పర్సన్ ఎ.సులోచన, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్**



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంపీ పాలకమండలి సభ్యులు

**షాద్‌నగర్, నవంబరు 23 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయబోతుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎ.సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఎంసీ నూతన పాలకమండలి సభ్యులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ అర్ధరాత్రైనా, అపరాత్రైనా రైతుల సంక్షే మం కోసమే పాటుపడతామని, మచ్చలేని పాలనను వారికి అందిసా_మని స్పష్టం చేశారు. తమకు దక్కిన పదవీ గౌరవం నియోజకవర్గ ప్రజలకే దక్కుతాయని, ఎమ్మెల్యే ఆశీస్సులతో తాము మార్కెట్ కమిటీలో నియమితులమయ్యామని అన్నారు. తమపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చేందుకు రాత్రింబవళ్లు కృషి చేస్తామని అన్నారు. షాద్ నగర్ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచే స్తామని తెలిపారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, లక్ష రూపాయల రుణమాఫీ ఇస్తామని ఇవ్వలేదని, కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక రెండు లక్షల రుణమాఫీ జరుగు తుందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి ఎలాంటి స్వార్థంలేని నాయకుడు ఎమ్మెల్యే కావడం ప్రజల అదృష్టమన్నారు. స్వలాభం చూసుకోకుండా పేదలకు, రైతులకు, కార్యకర్తలకు, కార్మికులకు ఎప్పటికప్పుడు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు పోతున్న నాయకుడు ఎమ్మెల్యే శంకర్ అని వారు కొనియాడారు. పార్టీ కోసం అహర్నిషలు కష్టవారిని గుర్తించి సమన్వయ కమిటీ ఆలోచన మేరకు తమకు పాలకవర్గంలో చోటు కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 27న ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డులో పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉంటుం దని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే శంకర్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలి పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొర్ర రవి, ఎ.బాల శౌరి రెడ్డి, చాకలి నర్సింహులు, జానంపేట సురేష్, సి. వెంకట నరసిం హ్మారెడ్డి, చిత్రగారి మల్లయ్య, పంది వెంకట్ రెడ్డి, లాహోటి భరత్, కక్కునూరు సందీప్ కుమార్, తౌడిశెట్టి నవీన్ కుమార్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎ.కృష్ణారెడ్డి, పి.రఘు, పురుషోత్తం రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

### రేపు ఓంకారేశ్వరాలయంలో కార్తీక లక్ష దీపోత్సవం

**చౌడపూర్ నవంబర్ 23 ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామ ఓంకారేశ్వర స్వామి దేవాలయం లో రేపు అనగా 25వ తేది, సోమవారం సాయంత్రం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర జంగమ సమాజ కార్యదర్శి, ఆలయ అర్చకులు మఠం రాజశేఖర్ తెలిపారు.. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా మందిపల్ గ్రామంలోని బసవన్న కట్ట ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో విశిష్ట అభిషేక కార్యక్రమాల అనంతరం , లక్ష వత్తుల కార్యక్రమం, లక్ష దీపోత్సవ కార్యక్రమాలు రేపు సోమవారం సాయంకాలం ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు

### మంచినీటి ట్యాంకుల ఏర్పాటుకు స్థల పరిశీలన



రైటప్: మంచినీటి ట్యాంకుల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్,కమిషనర్ ,తదితరులు

**పరిగి నవంబర్ 23 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో పలు కాలనీల్లో మంచినీటి ట్యాంకులు ఏర్పాటుకు శనివారం పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య లు స్థలాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ పరిగి పట్టణ కేంద్రం పలు వార్డుల్లో అమృత్ 2.2 నిధులతో 14 లక్షల లీటర్ల కెపాసిటీ గల మంచినీటి ట్యాంకుల నిర్మాణం కొరకు స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలో నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. పరిగి పట్టణంలో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ , మీర్ తహర్ అలీ , పురపాలక అధికారులు సంపత్ కుమార్ , కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.



### మాదిగ,మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం

**నల్గొండ ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహించిన మాదిగ,మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు.**

(చేవెళ్ల – ప్రభాతవార్త)



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కడ్తాల్ నవంబర్ 23, ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ చేరువయ్యే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం అమనగల్, మడ్గుల్, తలకొండపల్లి, కడ్తాల్, నాలుగు మండలాలు అధికారులతో కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్ లో జిల్లా, మండల వివిధ శాఖల సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులతో అబివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలి.ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలి. నాలుగు మండలాలలో మంజూరైన బీడీలు కల్వట్లు నిర్మాణ చేపట్టకుండా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. అధికా రులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలి లేనియెడల అధికారులపై చర్యలు తప్పవని ఎంపీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో కృష్ణారెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, డీఈవో సురేందర్ రావు పిడి శ్రీలత పరిశ్రమల శాఖ అధికారి లక్ష్మి, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నరసింహ ముదిరాజ్, వైస్ చైర్మన్ గుదురు భాస్కర్, సింగల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమేష్ గౌడ్ నరేష్ శ్యాంసుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ ముదిరాజ్, డిసిసి అధికార ప్రతినిధి గుదురు శ్రీనివాస్ రెడ్డి, బిచ్చ నాయక్, జంగిర్ అలీ, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం: చైర్మన్



పోచారం మున్సిపల్‌కు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23, ప్రభాత వార్త:** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరమని మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు శనివారం చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్‌కు చెందిన ఎడ్ల చిన్నకు 19 వేల 500 రూపాయలు, కె. విఘ్నేష్‌కు 12 వేల 500 రూపాయల చెక్కును చైర్మన్‌కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**షాద్‌నగర్ ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డి.గౌస్**

**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలో గల పురాతన శివాలయంలో శివలింగం అదృశ్యం ఘటనపై షాద్‌నగర్ ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డి.గౌస్ స్పందించారు. ఈ ఘటనకు పాల్పడిన దుండగులను వెంటనే వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం వారిని ఉపేక్షించకూడదని, వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజలు గంగా జమున తహజీబ్‌లా అన్నివర్గాలు కలిసిమెలిసి జీవిస్తున్నారని, అయితే వర్గాల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ ఘటనపై నిస్పక్షపాతంగా విచారణ జరిపి దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.


## ఘనంగా మహిళా శక్తి వారోత్సవాలు



**తలకొండపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో శనివారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు ప్రతి రోజు చెయ్యలవలిసిన పనులు సంఘం లో లేని మహిళ లను సంఘం లో చేర్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిసి దీప మాట్లాడుతూ కొత్తగా సంఘం లో చేరిన మహిళలకు వ్యక్తిగత పాస్ పుస్తకాలను అందజేసినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వివో ఏ స్వప్న తదితరులున్నారు.

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సకాలంలో పూర్తి చేయాలి

**-ఎంపీడీవో రామకృష్ణ నాయక్**



పూర్తి చేసిన సర్వే ఫారాలను ఎంపీడీవో కు అందజేస్తున్న ఎన్యూమరేటర్ తుప్పలి ఆనంద్ కుమార్

**కుల్కచర్ల, నవంబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో పూర్తిచేసిన కులాగణన సర్వే ఫారాలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లోనూ నిర్దేశించిన సమయంలో సర్వే పూర్తి చేసి అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హాబీబ్ అహ్మద్, ఎన్యూమరేటర్ తుప్పలి ఆనంద్ కుమార్, దస్తయ్య పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి దేవాలయంలో పూజల్లో ట్రిబుల్ ఆర్ బ్రదర్స్

## అయ్యప్ప సేవలో.. ట్రిబుల్‌ఆర్ బ్రదర్స్

**నందిగామ నవంబర్ 23 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం నందిగామ గ్రామానికి చెందిన రేగొండ రవీందర్ రెడ్డి ట్రిబుల్ ఆర్ బ్రదర్స్ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని అయ్యప్పను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వంకాయల నారాయణరెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగనర్సింలు, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, తుమ్మల నరసింహ యాదవ్, బి జంగయ్య గౌడ్, బి కృష్ణ, చించోటి కృష్ణ, ఆర్ రఘునందన్ రెడ్డి, ఆర్ రాధాకృష్ణారెడ్డి, ఆర్ రమేష్ రెడ్డి, వి గోపి, వి సుబ్బు, నవపేట్ రాజశేఖర్ గౌడ్ ,డి శ్రీశైలం గౌడ్, పిట్టల రాములు, ప్రవీణ్ కుమార్, పలువురు పారిశ్రామిక యజమానులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసిల్దార్, యంపిడిఓ, యంఈఓ

**పెద్దేముల్, నవంబరు 23, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాలను యంపిడిఓ జర్నప్ప, మండల విద్యాదికారి నర్సింగ్‌రావుతో కలిసి ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మద్యాహ్నా భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మంచి భోజనాన్ని మెను ప్రకారం అందించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. భోజనాన్ని ఉపాధ్యాయులు రుచి చూసిన తరువాతనే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్ళె భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు నాణ్యమైన భోజనం అందించాలి

### తహశీల్దార్ విజయ్‌కుమార్

**కొడంగల్,నవంబర్ 23ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్దులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ సూచించారు.జల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో వంట సామాగ్రిని తనిఖీ చేసి విద్యార్దులతో కలిసి భోజనం చేశారు.భోజనం నాణ్యత గురించి విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం విద్యార్దులకు భోజనం,స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆదేశించారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే




నెర్లమీది తాండా రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న రాంమెహన్‌రెడ్డి

**దోమ.నవంబర్ 23 ప్రభాతవార్త.** కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పర్గి ఎమ్మెల్యే టి.రాంమెహన్‌రెడ్డి అన్నారు.శనివారం నాడు దోమ మండల పరిదిలోని మెన్‌రోడ్డు నుండి బట్లచందారం గ్రామానికి కోటి ఇరువైఅయిదు లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంబించారు.నెర్లమీది తాండా,మోత్కులకుంట తాండాబిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ వచ్చే నాలుగు సంవత్సరాల్లో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పర్గి నుండి మహాబుబ్‌నగర్‌కు వెళ్ళాలంటే సింగల్ రోడ్డు,సౌకర్యంసరిగా లేదని తాను పాదయాత్ర చేపట్టి డబుల్‌రోడ్డు నిర్మాణం చేయుటకు కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు.పర్గినియోజక వర్గంలో 12 కోట్లతో బిటి రోడ్లు నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో దోమ మండలకాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి,కాంగ్రెస్‌నాయకులు రాఘవేందర్‌రెడ్డి,గుండాల్ ప్రభాకర్‌రెడ్డి,బంగ్లయాద య్యగౌడ్, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### -కుల్కచర్లలో ఆర్డీవో వాసుచంద్ర సుడిగాలి పర్యటన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

**కుల్కచర్ల, నవంబర్ 23, ప్రభాతవార్త :** రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో వాసు చంద్ర అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలను అడిగి తెలుసుకొని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు నిర్వహించాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు సమకూర్చాలని చెప్పారు. అనంతరం బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్ ను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి ఎప్పటికప్పుడు హాజరు నమోదు ప్రక్రియను నిర్వహించాలన్నారు.

# బీరసాగులో లాభాలు బాగు..!

## ఆరోగ్య సంజీవని బీరకాయ

## లాభసాటి పంటలపై రైతుల మొగ్గు



**నందిగామ నవంబర్ 23 ప్రభాత వార్త** మనము భుజించే ఆహారంలో వెజిటేబుల్ లో భాగమైన బీరకాయలో పోషక గుణాలు ఉండడంతో భోజనం ప్రియులు ఇష్టపడుతున్నారు. ఈ ప్రాంత రైతులు పందిరి బీర సాగుపై మొగ్గు చూపుతున్నారు. నందిగామ మండలంలో ఉత్తమ రైతు అవార్డు గ్రహీత,రైతు జిల్లెల్ల బాల్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో 2 ఎకరాల్లో బీరకాయపంట సాగు చేస్తున్నారు. మార్కెట్లో కిలోధర రూ.30 నుండి 35 రూపాయలు పలుకుతుంది అన్నారు. బీరకాయలో నీటి శాతం అధికంగా ఉండడంతో శరీరాన్ని చల్లగాఉంచుతుందని, క్యాలరీలు తక్కువగా ఉండి పోషకాలు ఎక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్ ఏ, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ బి6, పొటాషియం, సోడియం, జింక్, కాపర్, సిలినియం వంటి ప్రధానమైన పోషకాలు ఉండడంతో బీరకాయను పవర్ హౌస్ పేరు ఉంది. బీరకాయతో ప్రయోజనాలు.. బీరకాయలోని అధిక ఫైబర్ నీటి కంటెంట్ కారణంగా మలబద్ధకం సమస్యలను తగ్గించగలుగుతాయి. రక్తంలో ఎక్కువ స్థాయిలను సమతుల్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. శరీరంలో పేరుకుపోయిన విషపూరిత వ్యర్థాలు, ఆల్కహాల్ అవశేషాలను తొలగించడానికి తోడ్పడుతుంది, కొవ్వు పేరుకు పోవడాన్ని నిరోధిస్తుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. ఎండాకాలంలో అధిక శరీర వేడిని తగ్గించడం మొదలుకొని వాపును తగ్గించడం, బరువు నియంత్రించడం వరకు బీరకాయ అనేక విధాలుగా ఆరోగ్యానికి సాయపడుతుంది.బీరకాయలో ఐరన్, మాంగనీస్ వంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది యాంటీ ఇన్ ప్లమేటరీ బీటా కెరటం లక్షణాలను కలిగి ఉంటుంది కాబట్టి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆల్కహాల్ మత్తు నుండి కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి ఇది ఎంతో పని చేస్తుంది.. కూరగాయ గుండెకు మంచిది. ప్రమాదకర వ్యాధుల రక్షిస్తుందంటారు. లాభసాటి పంటతో కూలీలకు ఉపాధి రైతులు పందిరి పంటకు ప్రాధాన్యతనిచ్చి బీరసాగు చేయడంతో ఈ ప్రాంత వ్యవసాయ కూలీలకు ఉపాధి లభిస్తుంది. నిత్యం కలుపు తీయడం, ఆకులు కతరించడం, మందులు చల్లడం, ఎరువులు వేయడం, బీరకాయలు తెంపడం , మార్కెట్ కు పంపడం వంటి పనుల్లో దినసరి కూలీలు ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు.

ఫోటో రైట్ అప్: నందిగామలో రైతు జిల్లెల్ల బాల్ రెడ్డి పొలంలో ఏపుగా పెరిగిన బీరతోట. బీర తోటలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలు.

## సిసి కెమెరాలు ఏర్పాటు అన్ని విధాల రక్షణ

### పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు



సిసి కెమెరాలను ప్రారంభించిన ఎసిపి కె.రాములు,పాల్గొన్న డిఐ గంగాధర్, ఎస్ఐ హారిక, కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ వి.అశోక్, డి.వెంకటేశ, గణేశ్

**శామీర్‌పేట, నవంబరు 23, ప్రభాతవార్త**

సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం అన్ని విధాల రక్షణకు దోహదపడుతాయని, రామాలయంలో సిసి కెమెరాలు కట్టమైసమ్మ ఆలయ కమిటీ ద్వారా ఏర్పాటు చేయటం అభినందనీయమని పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు అన్నారు. శనివారం సాయంత్రం శామీర్‌పేటలోని రామాలయంలో సిసి కెమెరాలు కట్టమైసమ్మ ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేయటంతో ఎసిపి రాములు విచ్చేసి ప్రారంభించారు. దీనికి ముందుగా రామాలయంలో పూజలు చేసి శ్రీగణపతిని, శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీశివున్ని ,శ్రీఆంజనేయస్వామిలను ఎసిపి రాములు దర్శించుకుని పూజలు చేశారు. ఆ తరువాత రామాలయ ప్రాంగణంలో సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు మాట్లాడుతూ పేట్‌బషీరాబాద్ డివిజన్‌లో సుమారు 400వరకు దేవాలయాలు, మజీద్‌లు,దర్గాలు, చర్చిలు ఉన్నాయని వీటిని రక్షణలో భాగంగ సిపి, డిసిపిల సూచనల మేరకు వాటి ప్రాంగణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించటం జరిగిందన్నారు. శామీర్‌పేటలో రామాలయంలో, శ్రీవీరభద్రస్వామి ఆలయంలోనూ కట్టమైసమ్మ కమిటీ వారి ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు జరుగుతుందని అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు వల్ల ఎలాంటి సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉండదని, జరిగినా వాస్తవ సాక్షాధారాలు సిసి కెమెరాల వల్ల లభిస్తాయని అన్నారు. ఈ మధ్య దేవాలయల్లో జరిగిన గొడవలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయటం జరిగిందని ఆయా సంఘటనలను పరిశీలించి అన్ని దేవాలయాల్లో, మజీద్, చర్చిల్లోనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించటం జరిగిందన్నారు. అదే విధంగ ఆలయాలకు డోర్స్, గ్రిల్స్, లైటింగ్ తప్పనిసరి ఏర్పాటు చేసుకుంటే అన్ని విధాలుగ రక్షణ కూడ ఉంటుందని నిర్వాహకులు, ప్రజలు గమనించాలని ఆయన సూచించారు. అదే విధంగ రోడ్డు ప్రమాదాలకు, అవాంఛనీయ సంఘటనలు, చోరీలు సమస్యను గుర్తించటానికి సిసి కెమెరాలు దోహదపడుతాయని అన్నారు. మారుతున్న కాలం బట్టి సాంకేతికంగ సిసి కెమెరాలు ఏర్పాటు అందరు కూడ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీల వారు, బస్తీ వాసులు కూడ టీమ్‌గా కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రధాన రోడ్లు, చౌరస్తాల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద, ఆలయాల వద్ద కూడ దాతలు కూడ పలు చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని ఎసిపి రాములు అన్నారు. ప్రజలు పోలీసులను వినియోగించుకోవాలని, సహకరించాలని, పోలీసుల సహకారం కూడ ఉంటుందని, అవసరం మేరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎసిపి రాములు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట డిఐ గంగాధర్, ఎస్ఐ హారిక, శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వి.అశోక్, కోశాధికారి డి.వెంకటేశ్‌గౌడ్, కార్యదర్శి ఎస్.గణేశ్, పలువురు సభ్యులు, నాయకులు శ్రీనివాస్, ఆనంద్, గోపాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లు సృష్టించాలనే కొందరి దుశ్చర్య

### కాంగ్రెస్ గిరిజన ఆదివాసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు

### ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు

**షాద్‌నగర్, నవంబరు 23 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ఒక పథకం ప్రకారం అల్లర్లు సృష్టించి ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ గిరిజన ఆదివాసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్‌లోని పురాతన శివాలయంలో శివలింగం అపహరణ, విగ్రహాల ధ్వంసం ఘటనకు సంబంధించి శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎ.సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్‌లతో కలిసి పి.రఘు మాట్లాడారు. ఆలయంలో శివలింగం చోరీ క్షమించరాని నేరమని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం మతకల్లోకాలు, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి అల్లర్లు, విద్వేషాలను క్షమించదన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల తరచూ జరుగుతున్న దారుణాలను చూస్తుంటే కొందరు కుట్ర ప్రకారం ఈ చర్యలకు కారణమవుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ముఖ్యంగా ఆలయాల్లో సీసీ కెమెరాలు వెంటనే ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. దేవాలయాలు అందరివని, దేవాలయాల పరిరక్షించుకోవాలని బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం త్వరలోనే దుండగులను పట్టుకొని శిక్షిస్తుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు ఎ.కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, మహ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు.



తిరుపతిరెడ్డి తో మేడిపల్లి యాదవ సంఘం నాయకులు గ్రామ పెద్దలు

## ఎస్‌హెచ్ ఆర్ హేచరీస్ డైరెక్టర్‌ను కలిసిన యాదవ సంఘం కమిటీ

**యాచారం,నవంబర్ 23, ప్రభాతవార్త.** యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయానికి ఆర్థిక సాయం కోరుతూ మేడిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రాజేశ్వరి హెచ్చరిస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ తిరుపతిరెడ్డిని శనివారం యాదవ సంఘం సభ్యులు కలిశారు. అందుకు డైరెక్టర్ తిరుపతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తాననీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముంత జంగయ్య, నాయకులు అలంపల్లి నరసింహ, సంపత్ కుమార్, సురేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల బయోమెట్రిక్ మురాయింపు విరక్తి

**యాచారం,నవంబర్ 23, ప్రభాతవార్త**



సిగ్నల్స్ రాక మోరాయిస్తున్న బయోమెట్రిక్ మిషన్

పింఛన్ పంపిణీ చేసేవారు కావలసుకొని చేస్తున్నారా అసలు మిషన్ సిగ్నల్స్ రావడం లేదా అనే సందేహం పింఛన్దారులలో ప్రశ్నార్థకంగా మారింది. వయోవృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పింఛన్‌ల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి సమయానికి పింఛన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వాపోతున్నారు. యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఆసరా పింఛన్దారులకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేచి ఉన్నా గాని పింఛన్ అందక ఇంటికి తిరిగి వస్తున్నారని ఆరోపి స్తున్నారు. అసలు పింఛన్లు పంపిణీ చేసే వ్యక్తి కావల్సుకొని చేస్తున్నా డిమొన్నే ఒక అపోహ అందరిలో ఉండిపోతుంది. సంబంధిత అధికారులు తక్షణమే సమయానికి పింఛను అందేలా చేయాలని లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరిస్తున్నారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

### కన్వీనర్ మారయ్య



సింహ గర్జన గోడ పత్రికను విడుదల చేస్తున్న నాయకులు

**యాచారం నవంబర్ 23 ప్రభాతవార్త....** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో డిసెంబర్ 31న నిర్వహించబోయే మాల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాలల ఐక్యవేదిక కన్వీనర్ మారయ్య పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మాల ఐక్యవేదిక కన్వీనర్ మారయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ఐక్యవేదిక ప్రతినిధులు తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాలలో గోడపత్రిక విడుదల చేస్తూ మాలల ఐక్యత చాటాలని పిలుపునిస్తూ మాలలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా చింతపట్ల, మేడిపల్లి, తమ్మలోని గూడ గ్రామాలలో పర్యటించి సింహ గర్జన పిలుపుకు అందరూ స్వచ్ఛందంగా సమన్వయంతో సమిష్టిగా భారీ ఎత్తున హక్కుల సాధన కోసం రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ హనుమండ్ల కృష్ణ, యాదయ్య, గోరేటి గణేష్,ఎన్ కృష్ణ, వివిధ గ్రామాల యూత్ సభ్యులు, మాల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో విహారయాత్రలు, వనభోజనాలు సమాజ స్పృహను తీసుకువస్తాయి

### శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రధానాచార్యులు నాగరాజు

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :** విహారయాత్రలు, వనభోజనాలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు సమాజ స్పృహను తీసుకువస్తాయని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రధానాచార్యులు నాగరాజు అన్నారు.షాబాద్ మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులను ఫరూక్‌నగర్ మండలం భవానమ్మ దేవాలయం వద్దకు విహార యాత్రలో భాగంగా వనభోజన కార్యక్రమానికి శనివారం తీసుకెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు దినసరి ఒత్తిడి తగ్గించేందుకు విహారయాత్రలు, వన భోజన కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదేశాలు లాంటి ప్రాంతాలకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. కుల,మత, వర్గ వ్యత్యాసాలు లేకుండా విద్యార్థులు అందరూ కలిసికట్టుగా సహపంక్తి భోజనం చేయడంపై వారిలో ఐక్యత పెరుగుతుందన్నారు. అలాగే సమాజంపై స్పృహ ఏర్పడుతుందన్నారు. అందులో భాగంగానే పాఠశాల నుండి కార్మిక వనభోజనం కోసం భవానమ్మ ఆలయానికి వచ్చినట్టు తెలిపారు. ఈయాత్రలో విద్యార్థులకు ఇక్కడి ప్రాంత విశిష్టలను వివరించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, శంకర్, మాతాజీలు తదితరులు ఉన్నారు.



గురుకుల పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్‌లో గల గురుకుల పాఠశాలను శనివారం ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ తనిఖి చేశారు. సందర్భంగా పాఠశాల రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, విద్యా, మద్యాహ్నా బోజన ఏర్పాట్ల తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుర్వేదిక్ సెంటర్లను సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. గ్రామాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యకమ్రంలో పంచాయితీ కార్యదర్శి పాండురంగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థల పరిశీలన



ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నూతనంగ ప్రభుత్వ భవణాలు ఏర్పాటు చేసేందుకు శనివారం అధికారులు స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక పరిసర ప్రాంతంలో ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, హౌసింగ్ కార్యాలయాల ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ కార్యాలయాల స్థల పరిశీలన చేసిన పంచాయితీ రాజ్ డీఓ శ్రీనివాస్ ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు జగదీశ్వర్, ఏఈ వంశి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్ అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, రవి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ప్రసాద్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 23,(ప్రభాతవార్త):** విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పిట్ట ప్రసాద్ (40) ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫిజు వేయడానికి వెల్లి షాక్‌కు గురైయాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రసాద్ తమ్ముడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన



విద్యార్థులతో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ

**ఇబ్రహీంపట్నం, నవంబర్,23 ప్రభాత వార్త....** ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల్లోలో వివిధ సామాజిక అంశాల మీద ప్రతినెలా నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమం "స్మార్ట్ లివింగ్" ప్రోగ్రాం లో భాగంగా ఖిరోడ్ భద్రత ట్రాఫిక్ నియంత్రణఖి అనే అంశం మీద విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ "18 సంవత్సరాల లోపు పిల్లలకు లైసెన్సు లేకుండా వాహనాలను ఇవ్వకూడదనీ, ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర రూల్స్ పాటించాలని, జంప్ చేయకూడదని అలాగే హెల్మెట్ మరియు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలనే" విలువైన సందేశాన్ని ఇచ్చారు. ఇంగ్లీషు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జీలుగా ప్రిన్సిపల్ తో పాటు డీన్ రాకేష్, వైస్ ప్రిన్సిపల్ శ్రావణి మరియు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు లత శ్రీ, సింధు చౌహాన్ దుర్గాని,ఉదవి వ్యవహరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఇటువంటి కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్నం దుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులతో భోజనం చేసిన అధికారులు



**దోమ.నవంబర్ 23 ప్రభాతవార్త.** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి జోజనంను అందించాలని దోమ తహసీల్‌దార్ పురుషోత్తం, యంపిడివో మహేశ్‌బాబు అన్నారు.శనివారం నాడు దోమ మండల పరిదిలోని ఉట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మద్యాహ్నా బోజనంను పరిశీలించారు.ఈ సందర్బముగ వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహాకారాలు అందిస్తుందని అన్నారు. అందుకు విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో తల్లితండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.పాఠశాల ఆవరణలోని వంటగదులను, తరగతి గదులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులలతో కలిసి బోజనం చేశారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రదానోపాద్యాయులు ఎల్లయ్య,ఉపాద్యాయులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

### పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్ అన్నారు. గుండెపోటుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షాబాద్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మద్దూర్ మల్లేష్‌ను శనివారం భీంభరత్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆయన చికిత్స నిమిత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో ఆసుపత్రి చికిత్స పొందిన నిరుపేదలకు, సీఎం సహాయం నుండి ఆర్థిక సహాయం అందజేసి వారికి, ఆసుపత్రి ఖర్చులు భారం కాకుండా చూస్తామన్నారు.